మాజీ ఎమ్మెల్యే కిశోర్‌పై ఆరోపణలు సరి కాదు

- బీఆర్ఎస్ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తి, అక్టోబర్ 24 : నియోజకవర్గాన్ని పదేండ్లు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సబబు కాదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ పోరాడిన విద్యార్థి ఉద్యమ నాయకుడు గాదరి కిశోర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం హేయమైన చర్య అని అన్నారు. గత కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో రక్త పుటేరులు పారిన నేలపై కాళేశ్వరం జలాలతో పచ్చని పల్లెలుగా మార్చిన ఘనత ఆయనదే నని తెలిపారు. ప్రజాసమస్యలను, ప్రజలకిచ్చిన హామీలను ఏవిధంగా పరిష్కారం చేయాలో ఆలోచించకుండా, ప్రజల బాధల గురించి మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులపై ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడినుంచైనా పోటీ చేసే అవకాశం రాజ్యాంగం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, గోపగాని శ్రీను, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రుద్ర క్రాంతి కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ సర్పంచులు లకావత్ యాకునాయక్, గుగులోతు వెంకన్న, నాయకులు పులాని, ఉప్పుల నాగమల్లు పాల్గొన్నారు.

'గురవయ్య మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు'

గురవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బెజవాడ శ్రావణ్

నడిగూడెం, అక్టోబరు 24 : మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారు గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురవయ్య కుటుంబాన్ని గురువారం కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు బెజవాడ శ్రావణ్‌పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురవయ్య మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఆయన వెంట కోదాడ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీష, బత్తుల ఉపేందర్, మాజీ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వర్‌రావు, వల్లాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూకపంగు ఈదయ్య, రెడ్డిమల్ల శ్రీను, సైదులు, శ్రీను, రాజు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి : బీఆర్ఎస్

పాలకవీడు, అక్టోబర్24 : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రూ.4 వేల కోట్లకు పైగా ఉపకార వేతనాలు బకాయిలు ఉన్నాయని, వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్టడీ పూర్తయినా విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని, మరోవైపు ఫీజులు అందక విద్యా సంస్థల యాజమాన్యాలు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు మెండిచేయి చూపిస్తున్నదని, ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించలేదని పేర్కొన్నారు.

ఎన్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేసే వరకూ పోరాటం

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్

మాట్లాడుతున్న నాయకులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 24 : మోతె మండలం రావిపహాడ్‌లో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే ఎన్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకూ తమ పోరాటం ఆగదని, గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన తమ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. పోలీసులు తమ పార్టీ నాయకులు తెల్లవారుజామున అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సూర్యాపేటలోని లెనిన్ నగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే వేలాది ఎకరాల భూములు రైతులకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య, పిడమర్తి లింగయ్య, గులాం హుస్సేన్, మారసాని చంద్రకళ, సంతోషిమాతా, జయమ్మ, మోహన్, పద్మ, విజయ్ పాల్గొన్నారు.

'గీత కార్మికులకు బీమాపై అవగాహన కల్పించాలి'

నూతనకల్, అక్టోబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు అందిస్తున్న బీమాపై అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీమా పొందడానికి కావాల్సిన అర్హతలు, తదితర విషయాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని కోరారు. గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, రామచంద్రు, ఉప్పులయ్య, శేఖర్, రమేశ్, నాగలింగం, వీరేశం పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలి : సీపీఐ

నూతనకల్, అక్టోబర్ 24 : నిరుపేదలకు ఇండ్లు కట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వారితోనే కమిటీ ఏర్పాటు చేస్తే నిజమైన నిరుపేదలకు ఇండ్లు దక్కవని తెలిపారు. సమావేశంలో రాములు, వీరన్న, సాయిలు, ఉపేందర్, నాగమయ్య తదితరులు ఉన్నారు.

సీపీఎం నేరేడుచర్ల మండల కార్యదర్శిగా సిరికొండ శ్రీను

నేరేడుచర్ల, అక్టోబర్ 24 : సీపీఎం మండల కార్యదర్శిగా సిరికొండ శ్రీనును మండలంలోని ముకుందాపురంలో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. తన ఎంపికకు సహకరించిన పార్టీ శ్రేణులకు శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

ప్రతి పౌరుడు ఉచిత న్యాయ సలహా పొందొచ్చు

అందుబాటులోకి 15100 ఫోన్ నంబర్

సూర్యాపేట లీగల్, అక్టోబర్ 24 : అర్హులైన ప్రతి పౌరుడు న్యాయపరమైన వాటిపై ఉచిత న్యాయ సహాయం, సలహాలను పొందవచ్చని, ఇందుకు 15100 నంబర్‌కు ఫోన్ చేయొచ్చని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి తెలిపారు. పౌరుల సౌకర్యం మేరకు తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అందుబాటులో ఉంటుందని చెప్పారు. సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా పి.శ్రీవాణి గురువారం బాధ్యతలు స్వీకరించిన తర్వాత న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.గోవర్ధన్ రెడ్డితో కలిసి ఉచిత న్యాయ సలహాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

న్యాయమూర్తుల బాధ్యతల స్వీకరణ

సూర్యాపేట జిల్లా న్యాయస్థానంలో పని చేసిన న్యాయమూర్తులకు ఇటీవల బదిలీ అయిన విషయం తెలిసిందే. సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జిగా పార్విన్ కౌసర్, సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా పి.శ్రీవాణి గురువారం విధుల్లో చేరారు.

ఉచిత న్యాయ సలహాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తులు శ్రీవాణి, గోవర్ధన్‌రెడ్డి

డయేరియాతో అప్రమత్తంగా ఉండాలి

- హెల్త్ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్

వృద్ధురాలిని 108 వాహనం ద్వారా మెరుగైన చికిత్స కోసం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి పంపిస్తున్న వైద్య సిబ్బంది

చింతలపాలెం, అక్టోబర్ 24 : డయేరియాతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్ అన్నారు. చింతలపాలెంలో గురువారం ఆయన సందర్శించి డయేరియా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని, మాంసాహారం, చేపలకు దూరంగా ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. బ్లీచింగ్ పౌడర్‌ను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బంది చల్లాలని కార్యదర్శికి సూచించారు. వైద్యులు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని, ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ఒక వృద్ధురాలికి కొంచెం ఇబ్బందిగా ఉండటంతో 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం హుజూర్‌నగర్ ఆసుపత్రికి పంపినట్లు ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సభలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 24 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీతారాంపురంలోని ప్రియదర్శిని ఐటీఐ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సీపీఎం వన్‌టౌన్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయన్నారు. దేశంలోని బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండడంతో మైనార్టీ మతాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాటలకే పరిమితమైందని విమర్శించారు. గ్రామాలు, పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలన్నారు. అంతకు ముందు సీపీఎం సీనియర్ నాయకురాలు మామిడి పుల్లయ్య జెండాను ఆవిష్కరించగా అర్వపల్లి లింగయ్య, గండమల్ల భాగ్యమ్మ, షేక్ సైదులు మహాసభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, నాయకులు ఎల్గూరి గోవింద్, నరసింహారావు, వి.సాయికుమార్, మామిడి సుందరయ్య, మడ్డి అంజిబాబు, మామిడి పుల్లయ్య, పిట్టల రాణి, గండెపురి శశిరేక, పోతురాజు లక్ష్మి, షేక్ గౌస్, ఒట్టె ఎర్రలు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా రామాచారి

నియామకపత్రం అందుకుంటున్న జానకి రామాచారి

గరిడేపల్లి, అక్టోబర్ 24 : బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా ఎల్బీనగర్‌కు చెందిన తుంగతుర్తి జానకి రామాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు. గరిడేపల్లిలో బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానం ప్రకటించాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికపాటి మల్లాచారి, జగన్నాథచారి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంట సాగుకు మల్బరీ అనుకూలం

మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ముత్యాలు

గరిడేపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో పట్టు రైతులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ములుగు కేంద్రీయ పట్టు పరిశోధన కేంద్రం రీజినల్ రీసెర్చ్ సెంటర్ ఆర్థిక సహకారంతో చేపట్టినట్లు కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డి.నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.ముత్యాలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రత్యామ్నాయ పంటసాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. పట్టు ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలపై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా శిక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినోద్‌యాదవ్, కేవీకే పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త టి.మాధురి, ఉషారాణి, రాఘవేందర్, డి.ఆదర్శ్ రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

గౌతమ్ హర్షిత మల్లీశ్వరి

మఠంపల్లి, అక్టోబర్ 24 : పాఠశాల గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఆదివారం నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14, 17 విభాగాల్లో పోటీలకు మఠంపల్లి మండల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ మామిడి వీరస్వామి తెలిపారు. జడ్పీహెచ్ఎస్ వర్దాపురం పాఠశాలకు చెందిన ఎ.గౌతమ్, ఎస్ హర్షిత, ఎన్.మల్లీశ్వరి ఇటీవల జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారని, ఆదివారం వారు జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. వారి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పీఈటీలు వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, వీరస్వామి, సతీశ్, ఉపేందర్ అభినందించారు.

సౌత్ జోన్ కబడ్డీ జట్టుకు గురుమూర్తి

గురుమూర్తి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లికి చెందిన ములకలపల్లి గురుమూర్తి సౌత్ జోన్ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు పీఈటీ సతీశ్ తెలిపారు. ఈ నెల 30న చెన్నైలో మిల్కాసింగ్ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. గురుమూర్తి మండల కేంద్రంలోని వీవీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి నేషనల్ లెవల్ పోటీల్లో ఆడడం పట్ల ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు తేజ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులు సృజన్ గుప్తా, నవీన్

కోదాడ రూరల్ : భారత నావికా దళం ఆధ్వర్యంలో నవంబర్ 7న కేరళలో నిర్వహించే జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు తేజ విద్యార్థులు నోముల సృజన్ గుప్తా, కొండ్రా నవీన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉస్తేల రమా సోమిరెడ్డి గురువారం తెలిపారు. సెప్టెంబర్‌లో నావికా దళం దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో జాతీయస్థాయికి 18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. పిల్లల ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు.

తండ్రి కర్మ చేస్తూ కుమారుడు మృతి

మహేశ్‌చారి

సూర్యాపేట, అక్టోబర్ 24(ఆత్మకూర్.ఎస్) : తండ్రి కర్మకాండ చేస్తూ స్నానానికి వెళ్లి కోనేరులో మునిగి తనయుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోలోజు రుక్మాచారి నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం పాత సూర్యాపేటలో కర్మకాండలు నిర్వహిస్తున్నారు. గ్రామ సమీపంలోని చక్రయ్యగుట్ట వద్ద పిండప్రదానం చేసి గుట్టపై ఉన్న కోనేరులో కుమారుడు పోలోజు మహేశ్‌చారి(22) కుటుంబ సభ్యులతో కలిసి స్నానానికి దిగాడు. కాలుజారి నీటిలో పడగా బంధువులు కాపాడే ప్రయత్నం చేసినా మునిగిపోయాడు. మహేశ్ ఎంతకీ తేలకపోవడంతో కుటుంబ సభ్యులు రోదించారు. పరిసర ప్రాంతాల రైతులు కోనేరులో మహేశ్ మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ శంకర్‌నాయక్ తెలిపారు.

పోలీసు కళాజాత

హుజూర్‌నగర్, అక్టోబర్24 : పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలిసేవిధంగా పాటల రూపంలో పాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారుద్రాభిషేకం ఏర్పాట్ల పరిశీలన

హుజూర్‌నగర్, అక్టోబర్24 : ఈ నెల 27న పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరుగనున్న మహారుద్రాభిషేకం ఏర్పాట్లను సీఐ చరమందరాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీఐపీ గేటు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

హుజూర్‌నగర్, అక్టోబర్24 : హుజూర్‌నగర్‌లోని ఈద్గా కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.52 లక్షలు మంజూరు చేసినందుకు టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని గురువారం ఆయన ఒక ప్రకటనలలో పేర్కొన్నారు.

కూచిపూడిలో ప్రభుత్వ భూమి సర్వే

కోదాడరూరల్, అక్టోబర్ 24 : మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 225 సర్వే నంబర్‌లోని సర్కారు భూమిని కొలిచారు. సర్వేలో డీఐ మంచాయనాయక్, ఆర్ఐ శశిధర్, సర్వేయర్ నాగార్జున, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత

మేళ్లచెర్వు, అక్టోబర్ 24 : మండల పరిధిలోని రామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జువారీ సిమెంట్స్ యాజమాన్యం కంప్యూటర్, ప్రింటర్‌ను బహూకరించింది. ఈ మేరకు ప్లాంట్ హెడ్ జీఎన్‌బీ రావు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుకు వాటిని అందజేశారు. కార్యక్రమంలో ప్లాంట్ హెచ్ఆర్ హెడ్ పద్మాసింగ్ పాటిల్, సీనియర్ మేనేజర్ లుగేంద్ర పిళ్లై, ఉపాధ్యాయుడు మధు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గరిడేపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని శీత్లాతండా గ్రామానికి చెందిన గుగులోతు హరి చెందిన మొబైల్ రెండు రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు సీఐఆర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి అతని మొబైల్‌ను ట్రేస్ చేయగా దొరికింది. ఎస్ఐ చలికంటి నరేశ్ ఫోన్‌ను గురువారం ఫిర్యాదు దారుడికి అందజేశారు.

టీపీటీయూ పెన్‌పహాడ్ మండల కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

పెన్‌పహాడ్, అక్టోబర్ 24 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భూతపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా విసవరం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా బుర్రి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడపర్తి శ్రీనివాస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 24 : ప్రమాదవశాత్తు మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు సహ ఉద్యోగులు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కె.సురేందర్ అన్నారు. డిపోలో పని చేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగులక తరపున అందించే సాయాన్ని అందించి మాట్లాడారు. గత నెలలో మరణించిన ఆర్టీసీ డ్రైవర్ శ్రీను కుటుంబానికి రూ.75 వేలు, మరో డ్రైవర్ వీరస్వామి కుటుంబానికి రూ.36 వేలు, కండక్టర్ ప్రకాశ్ కుటుంబానికి రూ.45 వేలు గురువారం అందజేశారు. ప్రతి ఉద్యోగి తన వంతు సాయంగా తోటి ఉద్యోగులకు సహకారం అందించాలని డిపో మేనేరజర్ కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, పుల్లయ్య, బత్తుల సుధాకర్, ఎస్ఎస్ గౌడ్, నాగేశ్వర్‌రావు, హరీశ్, ఘనీ, బీఎన్ రెడ్డి, భాస్కర్, డీసీ నాయక్, యూసుఫ్, అయోధ్య, చక్రయ్య, వినోద్ పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి అండగా..

ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రాక్టర్ మెకానిక్‌లు

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని 32వ వార్డుకు చెందిన ట్రాక్టర్ మెకానిక్ చేపూరి పరి పూర్ణచారి(51) గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడంతో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, మెకానిక్‌లు కలిసి ఆయన కుటుంబానికి గురువారం రూ.1.60 లక్షలు అందజేశారు. అసోసిసియేషన్ ఉపాధ్యక్షులు అక్బర్, ప్రధాన కార్యదర్శి ప